878) సాళంగనాట

ప॥ ఒసగితివిన్నియు ఒకమాటే। వెసనిక జేసే విన్నపమేది॥

చ॥ నారాయణా నీనామము దలచిన -। నీరాని వరములిచ్చితివి।
చేరి నిన్ను నిటు సేవించిననిక। గోరి పడయు నిక కోరికలేవి॥

చ॥ హరి నీకొకకమరి యటు శరణంటే। గరిమల నన్నిటు గాచితివి।
నిరతముగా నిక నిను నుతియింపుచు। అరగొరతనివి నిను నడిగేదేదో॥

చ॥ శ్రీవేంకటేశ్వర చేయెత్తి మొక్కిన। భావమే నీపై పరగితివి।
యీవరుసల నీవింతటిదాతవు। ఆవలనిను కొనియాడెడిదేమి॥